Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 140 | Friday : 09.05.2025 | Price : 3/- | Pages : 4

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :140 | శుక్రవారం : 09.05.2025 | వెల : 3 | పేజీలు : 4




## ఆపరేషన్ సిందూరే

# మీకు సమాధానం






- దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీయాలని చూస్తే సహించేది లేదు
- భారత్ వైపు కన్నెత్తి చూస్తే.. భూమ్మీద మీకు నూకలు చెల్లినట్లే
- ఎన్నికలు వచ్చినప్పుడు రాజకీయాలు ఉండొచ్చు.. భిన్న సిద్ధాంతాలు ఉండొచ్చు
- కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీని కలిసి ఉగ్రవాదుల పీచమణిచేందుకు ఏ చర్య తీసుకున్నా సంపూర్ణ మద్దతు ఉంటుంది

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్**

ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ భారత సార్వభౌమత్వం మీద దాడి చేయాలని చూసేవారికి ఈ భూమ్మీద నూకలు చెల్లినట్లేనని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత సైన్యానికి సంఘీభావంగా హైదరాబాద్‌లో చేపట్టిన ర్యాలీలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఉగ్రమూకలకు ఆయన తీవ్ర - మిగతా3లో

## పునర్విభజన చట్టంలో

# అమరావతి పేరు



- ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోదం
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం
- అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీకి క్యాబినెట్ ధన్యవాదాలు
- తీరప్రాంత భద్రత, రక్షణ రంగ పరిశ్రమల వద్ద జాగ్రత్తలు వంటి అంశాలపై సమీక్ష
- అమృత్ స్కీమ్ నిధుల సద్వినియోగానికి కొత్త విధానం
- జలవనరుల శాఖలో జలహారతి కార్పొరేషన్ ఏర్పాటుకు ఆమోదం

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**


పునర్విభజన చట్టంలో విభజిత ఆంధ్రప్రదేశ్ రాజధాని స్థానంలో అమరావతి పేరు చేర్చే ప్రతిపాదనకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అమరావతి పేరును పునర్విభజన చట్టంలో చేర్చేలా చట్ట సవరణ చేయాలని క్యాబినెట్ తీర్మానం చేసింది. ఈ తీర్మానాన్ని కేంద్రానికి పంపించనున్నారు. అలాగే, ఈ భేటీలో అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీ కి క్యాబినెట్ ధన్యవాదాలు తెలిపింది. 47వ సీఆర్డీఏ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు ఆమోదముద్ర వేసింది. రాజధాని పరిధిలో వివిధ సంస్థలకు భూకేటాయింపులకు ఆమోదం - మిగతా3లో



## పాక్ కుయుక్తులు..

# భారత్ సీరియస్ వార్నింగ్

- పలు ప్రాంతాలను పాక్ టార్గెట్ చేసింది
- ఉత్తర, పశ్చిమ, భారత్‌లోని 15 ప్రాంతాలపై దాడులకు ప్రయత్నించింది
- 'ఆపరేషన్ సిందూర్'లో పాకిస్థాన్ సైన్య స్థావరాలను లక్ష్యంగా చేసుకోలేదు
- పాక్ దాడులను తిప్పికొట్టాం
- పాక్ మిస్సైళ్లను కూల్చేశాం




**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, జమ్మూ**

భారత్ చేతిలో వరుసగా చావు దెబ్బలు తగులుతున్నా.. పాకిస్తాన్ మాత్రం తన బుద్ధి మార్చుకోవడం లేదు. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌లోని ఉగ్రస్థావరాలు నేలమట్టం చేయగా.. ఆ తర్వాత తరచూ కవ్వింపులకు దిగుతూనే ఉంది. ఈ క్రమంలోనే తాజాగా జమ్మూ ఎయిర్‌పోర్ట్ సహా సరిహద్దుల్లోని రాజస్థాన్, పంజాబ్, గుజరాత్ సహాపలు రాష్ట్రాలను లక్ష్యంగా చేసుకుని డ్రోన్లు, క్షిపణులు, ఫైటర్ జెట్లతో దాడులకు దిగుతోంది. అయితే వాటికి వెంటనే స్పందించిన భారత డిఫెన్స్ సిస్టమ్.. ఎక్కడికక్కడ వాటిని అడ్డుకుంటూనే ఉన్నాయి. ఈ క్రమంలోనే పాకిస్తాన్‌కు చెందిన మిసైళ్లను, డ్రోన్లను కూల్చివేస్తోంది. ఈ నేపథ్యంలోనే అమెరికా నుంచి దిగుమతి చేసుకున్న ఎఫ్-16 యుద్ధ విమానంతో పాటు రెండు జేఎఫ్-17 ఫైటర్ జెట్లను కూడా భారత వాయుసేన కూల్చేసింది. అయితే రెండు జేఎఫ్-17, ఒక ఎఫ్-16 ఫైటర్ జెట్లను భారత బలగాలు కూల్చివేసినట్లు స్వయంగా పాక్ సైన్యం అంగీకరించింది. దీనికి సంబంధించి మీడియా ముందు వివరాలు వెల్లడించింది. పాకిస్తాన్ వైమానిక దళానికి చెందిన ఎఫ్-16 సూపర్‌సోనిక్ ఫైటర్ జెట్‌ను కూల్చివేసిందని పాక్ ఆర్మీ తెలిపింది. జమ్మూను డ్రోన్లు, క్షిపణులతో లక్ష్యంగా చేసుకునే పాకిస్తాన్ చేసిన ప్రయత్నం విఫలమైంది. తాజా దాడుల నేపథ్యంలో ఇప్పటికే భారత్ పాకిస్తాన్ మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితులు ఉండగా.. ఇవి మరింత తీవ్రంగా మారిపోయాయి. పాకిస్తాన్ కీలకమైన వైమానిక స్థావరాల్లో ఒకటైన సర్గోధా ఎయిర్‌బేస్ నుంచి ఎఫ్-16 ఫైటర్ జెట్ టేకాఫ్ అయింది. ఉపరితలం నుంచి గగనానికి ప్రయోగించే క్షిపణి వ్యవస్థ.. సర్గోధా వైమానిక స్థావరం సమీపంలో ఈ ఎఫ్-16 యుద్ధ విమానాన్ని కూల్చివేసిందని సంబంధిత వర్గాల ద్వారా తెలుస్తోంది. పాకిస్తాన్ వైమానిక దళంలోని ప్రధాన యుద్ధ విమానాల్లో చైనా, ఫ్రాన్స్‌కు చెందిన జేఎఫ్-17 ఫైటర్ జెట్‌లతో పాటు, అమెరికాకు చెందిన ఎఫ్-16 కూడా ఉంది. సర్గోధా ఎయిర్‌బేస్ పాకిస్తాన్ ఫ్రంట్ లైన్ వైమానిక స్థావరం. పాకిస్తాన్‌లోని అత్యంత రక్షిత ప్రాంతాల్లో

## సవాల్ చేస్తే చావుదెబ్బే..



- దేశ సమగ్రతే టాప్ ప్రయారిటీ: రాజ్‌నాథ్ సింగ్
- "మా సార్వభౌమత్వాన్ని ఎవరు సవాల్ చేయలేరు
- ఒక వేళ అలా అనుకుంటే ఊరుకునేది లేదు
- దాడులకు ప్రతి దాడులు తప్పవు.
- భారతదేశ సహనాన్ని పరీక్షించొద్దని పాక్ కు స్ట్రాంగ్ వార్నింగ్

## మందుపాతర పేలి ముగ్గురు పోలీసులు మృతి

- పలువురికి గాయాలు అయినట్లు సమాచారం.
- మావోయిస్టులు అమర్చిన మందుపాతర
- అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కోసం పోలీసులు కూంబింగ్



# స్వర్ణాంధ్ర ప్రదేశ్ సాధనే లక్ష్యం

**ఇన్వెస్ట్ మెంట్, ఇండస్ట్రీస్‌తోనే రాష్ట్రాభివృద్ధి**
**పలమనేరు పరిశ్రమల స్థాపనకు అన్ని విధాలా అనుకూలం**
**ఎయిర్, పోర్ట్, రోడ్ కనెక్టివిటీ అవకాశం ఉన్న ప్రాంతం**
**ప్రభుత్వ ప్రోత్సాహంతో ఇంటికో పారిశ్రామిక వేత్త తయారు కావాలి**
**రూ. 15.27 కోట్ల ఎం ఎస్ ఎం ఈ పార్కుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అమర్**



**పలమనేరు, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే 08:**
స్వర్ణాంధ్రప్రదేశ్ సాధన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అందులో భాగంగా నియోజకవర్గానికో ఎంఎస్ఎం ఈ (మైక్రోస్మాల్ అండ్ మీడియం ఎంటర్ ప్రిన్యూర్) పార్కును ఏర్పాటు చేయడం, జరుగుతుందని పలమనేరు శాసన సభ్యులు అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు పట్టణ సమీపంలోని నాగ మంగళం వద్ద రు-15.27 కోట్లతో ఏపీఐ ఐసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న "ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్" ఎంఎస్ఎం ఈ పార్క్‌కు గురువారం ఆయన శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పరిశ్రమలు పెట్టుబడులు వస్తేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని భావించి ప్రతిఇంట్లో పారిశ్రామికతయారు. చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీలను ఇచ్చి పారి శ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తు న్న దన్నారు. రాష్ట్రంలోనే పలమనేరు ప్రాంతం పరిశ్రమల స్థాపనకు అన్ని మంచి అనుకూలమైన ప్రాంతమని పేర్కొన్నారు. మూడు రాష్ట్రాల కూడలిలో ఉన్న ఈ ప్రాంతానికి అన్ని విధాల రోడ్డు సౌకర్యంతో పాటు పోర్టు సౌకర్యము, మరియు ఎయిర్పోర్ట్ కనెక్టివిటీ ఉన్నందున పరిశ్రమల స్థాపనకు చాలా అనుకూలమని వివరించారు. భవిష్యత్తులో పలమనేర్ ప్రాంతం మంచి ఇండస్ట్రియల్ క్యారీడారుగా కాబో తుందని కాబట్టి ప్రభుత్వం అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని స్థానికులు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని సూచించారు. ముఖ్యంగా పెద్ద నగరాలైన చెన్నై, బెంగళూరులలోని పారిశ్రామిక వేత్తలు రూరల్ ప్రాంతాలలో పెట్టు బడులు పెట్టేందుకు ఆసక్తి చూస్తు న్నారని, అలాంటి వారికి ఈ ప్రాంతం భవిష్యత్తులో చాలా అనుకూలంగా మారనుం దన్నారు. ఈ మధ్యనే తిరువూరుకు చెందిన ప్రముఖ టెక్స్టైల్ కంపెనీ ఈ ప్రాంతంలో తమ పరిశ్రమను ఏర్పాటు చేసేందుకు ముందుకు రావడాన్ని ఆయన గుర్తు చేశారు. కుప్పం, బైరెడ్డిపల్లి,వీ.కోట ప్రాంతాలు హార్టికల్చర్ పంటలకు అను కూలం కావడం చేత ఫుడ్ ప్రాసెసింగ్ పరి శ్రమల ఏర్పాటుకు అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. కాబట్టి ప్రభుత్వం సరళ తరంగా ప్రోత్సాహాలనందిస్తూ చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఇంటికో పారిశ్రామికవేత్తలుగా ఈ ప్రాంత వాసులు ముందుకు రావాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమాల్లో పలమనేరు ఆర్డివో భవాని, తహసీల్దార్ ఇన్బనాథన్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సుబ్బారావు, డిఐసి జనరల్ మేనేజర్ సూరి బాబు, డిప్యూటీ జోనల్ మేనేజర్ భార్గవి, అసి స్టెంట్ మేనేజర్ ఇస్మాయిల్,ప్రాజెక్టు ఇంజి నీర్ ప్రవీణ్, లైజనింగ్ ఆఫీసర్ లోకేష్, ఐపీవో రామాంజుల మరియు పలమనేరు కో-ఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్ వి బాలాజీ, తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు కిషోర్ గౌడ, సోమ శేఖర్ గౌడ్, రంగనాథ్, నాగరాజురెడ్డి, ఆర్.బి.సి కుట్టిలతో పాటు నాయకులు గిరి, ప్రతాప్ రెడ్డి మరియు పలమనేర్ ఆటోనగర్ అండ్ ఎంఎస్ఎంఈ యూనియన్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, జగదీష్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థిక శక్తిగా ఎదగాలి

**ఇంటికో పారిశ్రామిక వేత్తను చేయడమే ప్రభుత్వ లక్ష్యం**
**ప్రాథమిక టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**



**పలమనేరు, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే 08:**
స్థానికంగా మనకున్న అవకాశాలను అంది పుచ్చుకుని మహిళలు ఆర్థిక శక్తిగా ఎదగాలని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. మహిళా సాధికారత లో ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రాథమిక టైలరింగ్ శిక్షణను పట్టణంలోని ఐకెపి కార్యాలయంలో ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పథకం యొక్క ఉద్దేశాన్ని డిఆర్డిఏ పిడి శ్రీదేవి మహిళలకు వివరించారు. అనంతరం జరిగిన సమావేశంలో మహిళలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ కార్యక్రమం మహిళలకు ఎంతో ఉపయోగకరమైందన్నారు. ప్రాథమిక టైలరింగ్ శిక్షణ ద్వారా మహిళలకు కుట్టు మరియు డిజైన్ నైపుణ్యాల అందించడంతో వారికి ఆర్థిక మరియు మహిళా సాధికారత కల్పించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ ద్వారా ఆర్థిక స్వావలంబనతో పాటు తక్కువ పెట్టుబడితో జీవనోపాధి అవకాశాలు, గ్రామీణ మరియు పట్టణ పేద మహిళలకు ఆదాయ మార్గంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఇంటికో మహిళా పారిశ్రామికవేత్తను తయారు చేయడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని వివరించారు. భవిష్యత్తులో ఈ ప్రాంతంలో టెక్స్ టైల్ పరిశ్రమల ఏర్పాటుకు పెద్ద కంపెనీలు ముందుకు వస్తున్నాయని దీంతో వేలాదిమందికి ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందన్నారు. కాబట్టి ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా రాణించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్వీ రమణ రెడ్డి, ఎంపీడీఓ ఖాదర్ భాషా, బాలాజీ కోపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్వీ బాలాజీ, నాయకులు నాగరాజు రెడ్డి, అర్బీసి కుట్టి, గిరిబాబు, ఖాజా, నాగరాజు, మదన్, కిరణ్, బీఅర్వీ కుమార్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మి పురం సురేశ్ రెడ్డికి
# అభినందనల ఝల్లులు

**వరదయ్యపాలెం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే08:**



నారా లోకేష్‌చే ఉత్తమ కార్యకర్త పుష్కారం అందుకున్న వరదయ్యపాలెం మండలంలోని సిఎల్ ఎన్‌పల్లి పంచాయతీకి చెందిన లక్ష్మిపురం సురేశ్‌రెడ్డికి హృదయపూర్వక అభినందనలు! వరదయ్యపాలెం మండలంలో అంకితభావంతో చేసిన సేవలకు ఇది నికర గుర్తింపుగా నిలుస్తుంది. యువతకు స్ఫూర్తిగా నిలవాలి!"అని కోరుకుంటున్నాను. గుత్తి త్యాగరాజు డీవీఎంసీ మెంబెర్.

# కౌండిన్యానదిపై బ్రిడ్జి తోపాటు రైతులకు రోడ్డు సౌకర్యం కల్పించాలని

**పలమనేరు, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే 08:**
పలమనేరు రూరల్ మండలం పెంగర గుంట పంచాయతీలోని మొసలిమడుగు గ్రామస్తులకు.మరియు ఏటి గడ్డ యానాదుల కాలనీవాసులకు.కౌండి ణ్యానదికి ఇరువైపులా మరికొన్ని గ్రామాలకు. గత కొన్ని దశాబ్దాలుగా కౌండి ణ్యానదిపై బ్రిడ్జి. మరియు రోడ్డు సౌకర్యం లేక అష్టకష్టాలు పడుతున్నారు. ఈ గ్రామాలకు మద్యన గతంలో కౌండిన్యానదికి చెక్ డ్యాము నిర్మించారు.ఈ నదిలో నీరు బారీగా ప్రవ హించడంవలన నదిని దాటి వెళ్ళలేక గత కొన్ని సంవత్సరాలుగా రాకపోకలు లేక కృష్ణాపురం మీదుగా 15 కిలోమీటర్ల దూరం వెళ్ళి అటు పలమనేరుకు ఇటు మొసలి మడుగు తదితర గ్రామాలకు వెళ్ళాలంటే 50 రూపాయలు ఖర్చు పెట్టు కుని ఇబ్బందులు పడుతూ రావాలి.ఈ గ్రామాలకు ఆటోలు కూడా రావు.మొసలి మడుగు గ్రామంలో సుమారు 150 కుటుంబాలు పైన ఉన్నారు. ఏటి గడ్డ గ్రామంలో యానాదులకు చెందిన 70 కుటుంబాలు ఇతర బీసీలు అక్కడున్న మరికొంతమంది రైతులు 80 శాతం పైన రైతు కుటుంబాలు ఉన్నారు. ఈ గ్రామాలకు సమీపంలో మరికొన్ని గ్రామాల ప్రజలంతా మొసలి మడుగు గ్రామం మీదుగా.అటు తమిళనాడుకు.ఇటు పలమ నేరుకు వెళ్ళాలంటే మొసలి మడుగు గ్రామానికి నేరుగా రావాలంటే అర్ధకిలో మీటరు దూరం మాత్రమే. ప్రస్తుతం కౌండి న్యానదిలో నీరు ఉన్నందున. ఏటి గడ్డ యానాదుల కాలనీలోతో పాటు సమీప గ్రామాల్లోని చదువు కునే చాలా





మంది విద్యార్థులు స్కూలుకు వెళ్ళలేక ఇళ్ళ వద్దనే ఉంట్టున్నారు. ఏటికి ఇరువైపులా అనేక గ్రామాల ప్రజలు రైతులందరూ కూడా ఈ నదికి ఇరువైపుల ఉన్న వ్యవ సాయ భూములకు ప్రతీ నిత్యం వెళ్ళాలంటే ఈ దారిలోనే వెళ్ళాలి.ఈ దారిలో కౌండిన్యానది ఉండడం వలన చుట్టుపక్కల మరికొన్ని గ్రామాల ప్రజలకు. రైతులకు రాకపోకలు లేక కొన్ని ఏళ్ళతరబడి చాలా ఇబ్బందులు పడుతున్నారు. రైతులువ్యవ సాయం చేపట్టేందుకు విత్తనాలు. ఎరువులు. కూరగాయలు. పాలు. ఫలసాయం. ఇటువంటివి ప్రతినిత్యం నిత్యావసరాల కొరకు వెళ్ళేవారు. అలాగే విధ్యార్థులు. గర్భిణి స్త్రీలు. బాలింతలు. వృద్దులు. అనారోగ్యం కారణంగా ఆసుపత్రికి వెళ్ళాలంటే చుట్టుపక్కల వారంతా మొసలిమడుగు గ్రామానికి చేరుకుని రోడ్డు మార్గాం ప్రజలకు రైతులకు కౌండిన్యానదిలో సమీప గ్రామాలకు రాకపోకలకు ఇదే దారి ఈ దారి అకాల వర్షాలకు నదిలో చేరడంతో ఈ రహదారి పూర్తిగా కోతకు గురైంది నదికి ఇరువైపుల ఉన్న గ్రామాల ప్రజలు రైతులకు రాకపోకలకు లేకుండా ఇబ్బం దులకు గురవుతున్నారు ప్రస్తుత ప్రభు త్వం వెంటనే స్పందించి రహదారిని బాగు చేసి నదికి ఇరువైపుల ఉన్న గ్రామాల ప్రజలు రైతులకు రహదారి తోపాటు బ్రిడ్జి నిర్మాణం కూడా చేపట్టి రాకపోకలు సాగి సాగిఇచ్చేలా చేపట్టాలని ఈ విషయాన్ని గ్రామస్తులు తోపాటు జిల్లా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఉమాపతి నాయుడు కూడా జిల్లా కలెక్టరు వారికి. ప్రజాప్రతినిధులకు. ముఖ్య మంత్రికి. కూడా వినతిపత్రాన్ని సమర్పించారు.

# శ్రీసిటీలో ఎల్‌జి భారీ పరిశ్రమకు మంత్రి లోకేష్ భూమిపూజ

**ఎపిని ఎలక్ట్రానిక్స్ పవర్ హౌస్‌గా మార్చేందుకు బాటలు**
**పారిశ్రామిక పురోగతికి చుక్కానిలా శ్రీసిటీ : మంత్రి లోకేష్**







**శ్రీసిటీ, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 08:**
ఉద్యోగాలు, ఆవిష్కరణల ద్వారా ఆంధ్ర ప్రదేశ్‌ను ఎలక్ట్రానిక్ పవర్ హౌస్‌గా మార్చేందుకు బాటలు వేస్తున్నామని రాష్ట్ర విద్య,ఐటి,ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. దక్షిణ కొరియాకు చెందిన అంతర్జాతీయస్థాయి ఎలక్ట్రానిక్స్ గృహోపకరణాల తయారీ సంస్థ ఎల్‌జి ఎలక్ట్రానిక్స్ శ్రీసిటీ యూనిట్‌కు గురువారం ఉదయం లోకేష్ భూమిపూజ చేశారు. మంత్రికి శ్రీసిటీ చైర్మన్ శ్రీనిరాజు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నా రెడ్డి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.... మేము ఈరోజు ఎల్‌జి యూనిట్‌కు మాత్రమే కాదు - ఆంధ్ర ప్రదేశ్ భవిష్యత్తు కోసం కొత్త పునాదులు వేస్తున్నాం. ఇది మన రాష్ట్రం తోపాటు భారత దేశ పారిశ్రామిక వృద్ధి, సాంకేతిక పురోగతిలో ఒక మైలు రాయి. 5,000 కోట్లకుపైగా పెట్టుబడి తో ఎల్‌జి ఎలక్ట్రానిక్స్ ఆంధ్రప్రదేశ్‌కు ప్రపంచస్థాయి తయారీ యూనిట్‌ను తీసుకురావడమేగాక ఎపిని పెట్టుబడుల గమ్య స్థానంగా ప్రపంచ విశ్వాసాన్ని పునరుద్ఘాటి స్తోంది. మేడ్ ఇన్ ఆంధ్ర నుండి మేడ్ ఫర్ది వరల్డ్ వరకు మా జైత్రయాత్ర కొనసాగుతుంది. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలి ప్రధాన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో ఒకటిగా ఎల్‌జి శ్రీసిటీ యూనిట్ ఆవిష్కృత మైంది. పారిశ్రామిక రంగంలో ఆంధ్ర ప్రదేశ్ భవిష్యత్తుపై చంద్రబాబు నాయుడు నిబద్ధతకు ఇది అద్దంపడుతోంది. మేము సులభతరమైన వ్యాపారానికి హామీ ఇవ్వడమేగాక స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను అనుసరిస్తున్నాం. శ్రీసిటీ లో ఎల్‌జిఎల క్ట్రానిక్స్ అత్యాధునిక తయారీ కర్మాగారానికి శంకుస్థాపన కార్యక్రమం సందర్భంగా మీ ముందుకురావడం గొప్పగౌరవంగా భావిస్తు న్నాను. ఎల్‌జి దాని విక్రేత కంపెనీల నాయకత్వ బృందాలు, భాగ స్వాములందరికీ హృదయపూర్వక స్వాగతం పలుకుతు న్నాను. మేము కేవలం కర్మాగారాలను నిర్మించడం లేదు, రాష్ట్ర భవిష్యత్తును నిర్మిస్తున్నాం.

## మిఠాయి కొట్టులో తినుబండారాలను పరిశీలిస్తున్న
# కడా పిడి వికాస్ మర్మత్,



**గుడుపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 08:**
గుడుపల్లి మండలం యామనూరు గ్రామంలో వెలసిన ద్రౌపతి దేవాలయ జాతరలో భాగంగా గురువారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన మిఠాయి కొట్టులో తినుబండారాలను పరిశీలి స్తున్న కడ పిడివికాస్ మర్మత్, ఆర్టీసీఉపాధ్యక్షుడు పీఎస్ మునిరత్నం, డీఎస్పీ పార్థసారథి, ఆర్డీఓ శ్రీనివాసులు, రూరల్ సీఐ మల్లేష్ యాదవ్, ఎఎంసి మాజీ చైర్మెన్ ఆర్.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో మెలగాలి..
## నగిరి డిఎస్పి సయ్యద్ మహమ్మద్ అజీజ్

**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 08:**



సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో మెలగాలి అని నగిరి డిఎస్పి సయ్యద్ మహమ్మద్ అజీజ్ అన్నారు గురువారం నగరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ తల సేమియా దినోత్స వం సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో గంగాధర నెల్లూరు నియోజకవర్గ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 5 మంది రిపోర్టర్లు రక్తదా నం చేశారు అలాగే ఎస్ఆర్ పురం కార్వేటినగరం నగిరి పోలీస్ స్టేషన్ కు సంబంధించిన ఎస్ఐ లు కానిస్టేబుల్ హోంగార్డులు మరియు ఎన్‌సీసీ విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ సందర్భం గా నగిరి డిఎస్పి మాట్లాడుతూ తలసేమియా అనేది రుగ్మత ఇది జన్యుపరమైనది ఈ వ్యాధి తల్లిదండ్రుల నుంచి పిల్లలకు సంక్రమిస్తుంది తెలియజేశారు. అలాగే ఈ రక్తదాన శిబిరంలో పాల్గొన్న రిపోర్టర్లకు ఎస్సై, పోలీసులు, హోంగార్డులు ఎన్‌సీసి విద్యార్థులకు డిఎస్పి అభినందిం చి రక్తదాన శిబిర సర్టిఫికెట్లను అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ పురం ఎస్సై సుమన్ కార్వేటినగరం ఎస్సై రాజ్ కుమార్ గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తిరుమల ,ఏబీఎన్ రిపోర్టర్ వెంకటేష్, సాక్షి ,రిపోర్టర్ నరేష్ సుమన్ టీవీ రిపోర్టర్ మునికృష్ణ ,దేవరాజులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు సాంకేతిక పరిజ్ఞానాన్ని
# పెంపొందించుకోవాలి

**చౌడేపల్లి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 08:**



రైతులు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించుకోవాలని దుర్గసముద్రం రైతు సేవా కేంద్రలో మండల వ్యవసాయ అధికారి జ్యోతమ్మ,మాస్టర్ ట్రైనర్ నవీన్ తెలిపారు. గురువారం రైతుసేవా కేంద్రంలో స్కిల్ ఆఫ్ చిత్తూరు- డిజిటల్ ట్రైనింగ్ పై రైతులకు శిక్షణ కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు స్మార్ట్ ఫోన్ ఎలా ఉపయోగించాలో తెలుసుకోవాలన్నారు. స్మార్ట్ ఫోన్ల వలన కలిగే లాభాలు, వాటి నష్టాలను తెలియజేశారు. ఫోన్‌పే, గూగుల్‌పే వంటి యాప్లను వ్యవసాయ, అగ్రిసెంట్రల్, ప్లాంటిక్స్, ఎన్పీఎస్ఎస్, మార్కెటింగ్ యాప్, యుట్యూబ్ వంటి వ్యవసాయ యాప్ల వినియోగం ద్వారా వ్యవసాయం చేయు విధానాలపై అవగాహన కల్పించారు. అలాగే వ్యవ సాయ పథకాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల గురించి రైతులకు తెలియజేశారు. శిక్షణ కార్యక్రమంలో 30 మంది రైతులకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. అందులో ఉన్నవారు 10 మంది రైతులకు శిక్షణ ఇచ్చినట్లయితే వారికి టాప్‌త్రీ లోని ముగ్గురికి శిక్షక రైతులకు బహుమతులను అందించడం జరుగుతుందన్నారు. మొదటి బహుమతిగా రూ.20 వేలు, రెండో బహుమతిగా రూ.12 వేలు, మూడవ బహుమతిగా రూ.8 వేలు చొప్పున నగదు ప్రోత్సాహక బహుమతులను కలెక్టర్ చేతుల మీదుగా అందించి, సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారిగా మండల వ్యవసాయశాఖ అధికారి జ్యోతమ్మ పాల్గొన్నారు, రైతులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సిందూరే మీకు సమాధానం

-మొదటిపేజీ తరువాయి

హెచ్చరికలు జారీ చేశారు. "పాక్ ఉగ్రవాదులు, పాక్ పాలకులు, అంతర్జాతీయ ముఖచిత్రంలో ఉన్న ఏ దేశమైనా సరే ఉగ్రవాదాన్ని ప్రోత్సహించి భారత సార్వభౌమత్వంపై దాడి చేయాలనుకొని.. భారత్ వైపు కన్నెత్తి చూస్తే ఈ భూమ్మీద మీకు నూకలు చెల్లినట్లే. భూమ్మీద మీరు నివసించేందుకు అర్హత కోల్పోయినట్లే. ఎన్నికలు వచ్చినప్పుడు రాజకీయాలు ఉండొచ్చు. భిన్న సిద్ధాంతాలు ఉండొచ్చు. కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీని కలిసి ఉగ్రవాదుల పీచమణిచేందుకు ఏ చర్య తీసుకున్నా సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఇదీ భారతీయుల స్ఫూర్తి" అన్నారు.

**ఆపరేషన్ సిందూరే మీకు సమాధానం..**

"బ్రిటిష్ వాళ్ల నుంచి శాంతి ద్వారానే భారత్‌తో పాటు పాక్‌కు కూడా స్వేచ్ఛా వాయువులు అందించి అమరుడయ్యారు మహాత్ముడు. ఆయన ఇచ్చిన చేసిన శాంతియుత పోరాటం వల్లే మనం ఈరోజు స్వేచ్ఛను అనుభవిస్తున్నాం. ఆయన శాంతి సిద్ధాంతాన్ని పుణికి పుచ్చుకున్న భారతీయులు శాంతిని కోరుకుంటూ దేశాన్ని అభివృద్ధి పథం వైపు నడిపిస్తూ ప్రపంచానికే ఆదర్శంగా నిలిచే దిశగా కొనసాగుతున్నారు. మా శాంతి ఆకాంక్షను చేతగానితనంగా భావించి ఎవరైనా మా భూభాగంలో కాలుమోపి.. మా ఆడబిడ్డల నుదుట సిందూరాన్ని తుడిచేయాలని అనుకుంటే.. ఆపరేషన్ సిందూరే మీకు సమాధానం. ఆపరేషన్ సిందూర్ ద్వారానే మిమ్మల్ని నేలమట్టం చేసే శక్తి మా వీర జవాన్లకు ఉంది. ఆ వీర జవాన్‌లకు 140 కోట్ల భారతీయులు అండగా నిలబడతారని ఈ ర్యాలీ ద్వారా సందేశం ఇవ్వదలచుకున్నాం" అన్నారు.



**సైన్యానికి సంఘీభావంగా హైదరాబాద్‌లో భారీ ర్యాలీ**

ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భారత సైన్యానికి సంఘీభావంగా హైదరాబాద్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో చేపట్టిన ఈ ర్యాలీ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం నుంచి నెక్లెస్ రోడ్డు వరకు కొనసాగింది. జాతీయ జెండాలను చేతబూని ర్యాలీగా ముందుకు సాగారు. సీఎం రేవంత్ రెడ్డి పిలుపు మేరకు ఈ ర్యాలీలో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ విజయశాంతి, సచివాలయ ఉద్యోగులు, మాజీ సైనికాధికారులు, భారీ సంఖ్యలో విద్యార్థులు, యువత పాల్గొన్నారు. పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం రెండు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళులర్పించారు.

అంతకుముందు గురువారం సాయంత్రం ఈ సంఘీభావ ర్యాలీ సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం వరకు సాగింది. అనంతరం పహల్గాం మృతులకు సీఎం రేవంత్ రెడ్డితోపాటు ఆయన కేబినెట్‌లోని పలువురు మంత్రులు ఘనంగా నివాళులర్పించారు. వారి చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి.. వారి మృతికి సంతాప సూచకంగా రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు.

పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ ప్రతీకార చర్యగా బుధవారం తెల్లవారుజామున ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. అందులోభాగంగా పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద మూకల స్థావరాలను నేలమట్టం చేసింది. కేంద్ర ప్రభుత్వ చర్య పట్ల సర్వత్ర హర్షం వ్యక్తమవుతోంది.

# పునర్విభజన చట్టంలో అమరావతి పేరు

-మొదటిపేజీ తరువాయి



తెలిపింది. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ తదితర సంక్షేమ కార్యక్రమాలపై చర్చించింది. తీరప్రాంత భద్రత, రక్షణ రంగ పరిశ్రమల వద్ద జాగ్రత్తలు వంటి అంశాలపై సమీక్ష నిర్వహించింది. ఆపరేషన్ సిందూర్ నిర్వహించిన త్రివిధ దళాలకు క్యాబినెట్ అభినందనలు తెలిపింది. ఆపరేషన్ సిందూర్ అనే పేరు బాగుందని, దేశ ప్రజల భావోద్వేగాలను ప్రతిబింబించేలా ఈ పేరు ఉందని క్యాబినెట్ అభిప్రాయపడింది. ఇదే తరహాలో రాష్ట్రంలోని పలు సంక్షేమ పథకాలకు మంచి పేర్లు పెట్టేలా దృష్టిపెట్టాలని నిర్ణయించింది. దేశ సరిహద్దుల్లో యుద్ధ వాతావరణానికి సంబంధించి సుదీర్ఘంగా చర్చించారు. విశాఖ, మచిలీపట్నం, నాగాయలంకలలో వంటి ప్రదేశాల్లో భద్రత, కార్యాచరణపై మంత్రులతో సీఎం సుదీర్ఘంగా చర్చించారు. తీర ప్రాంతాల్లో భద్రతకు సంబంధించి జాగ్రత్తగా ఉండాలని మంత్రులకు సీఎం సూచించారు. మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో ఆర్థిక సాయం పెంపు, రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి మెగా ఈవెంట్స్ నిర్వహించే ప్రతిపాదనకు అంగీకారం తెలిపింది. మున్సిపల్ శాఖ 281 పనులను హైబ్రిడ్ యాన్యూటీ విధానంలో చేపట్టేందుకు ఆమోదం తెలిపింది. వైకాపా హయాంలో ఆమోదించి కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న 3 చట్టసవరణ బిల్లులను వెనక్కి తీసుకోవాని క్యాబినెట్‌లో నిర్ణయించారు.

క్యాబినెట్ నిర్ణయాలు పాయింట్ల వారీగా..

క్యాబినెట్ భేటీలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి పార్థసారథి మీడియాకు వెల్లడించారు. **అందులో ముఖ్యాంశాలివే..**

**అమృత్ స్కీమ్ నిధుల సద్వినియోగానికి కొత్త విధానం**

**జలవనరుల శాఖలో జలహారతి కార్పొరేషన్ ఏర్పాటుకు ఆమోదం**

**రూ.349 కోట్లతో కాలువల్లో పూడికతీతకు ఆమోదం**

**చెరువుల్లో మట్టిని రైతులు ఉచితంగా తీసుకెళ్లేందుకు ఆమోదం**

**కేంద్ర హోంశాఖ వద్ద పెండింగ్ బిల్లులు వెనక్కి తీసుకొనేందుకు నిర్ణయం**

**పారిశ్రామిక వివాదాల సవరణ చట్టం, లేబర్ లాస్ సవరణ చట్టంవెనక్కి తీసుకుంటూ నిర్ణయం**

**జాలర్లకు రూ.20వేల చొప్పున ఆర్థిక సాయానికి ఆమోదం**

**కడప జిల్లాలో ఆదానీ గ్రీన్ ఎనర్జీ పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టుకు నెడ్ క్యాప్ ద్వారా 19,164 ఎకరాల భూ కేటాయింపు.. రైతులకు రూ.31వేలు చొప్పున చెల్లించేలా ఆదేశం**

**కర్నూలు జిల్లాలో సిటీ గ్యాస్ టెర్మినల్ కోసం ఐవోసీకి ఐదెకరాలు**

**విశాఖలో టూరిజం డెవలప్‌మెంట్ అథారిటీకి 18.7 ఎకరాలు కేటాయింపు**

**పర్యాటక శాఖ మెగా ఈవెంట్లకు రూ.78 కోట్లు కేటాయింపునకు ఆమోదం**

# రేవంత్ ఫ్రస్టేషన్ దేనికి

**హైదరాబాద్ :** " నన్ను ఎవడూ నమ్మడం లేదు. అప్పులు పుట్టే పరిస్థితి లేదు. చివరికి బ్యాంకులు కూడా దొంగలను చూసినట్టు చూస్తున్నాయి. ఏ ప్రజా పథకం రద్దు చేయాలో మీరే చెప్పండి. వస్తున్నా ఆదాయం పింఛన్లకు, జీతాలకు, పాత అప్పుల వడ్డీలు కట్టడానికే సాలుతోంది"ఇవీ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పై చేసిన వ్యాఖ్యలు. ఒక రకంగా తెలంగాణ రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీసినట్టుగా ఆయన ప్రకటించారు.. ఇది రేవంత్ రెడ్డి అనుభవలేమి, కెసిఆర్ చేసిన రుణాలకు ఇది ఒక మచ్చ తునక. అయితే రేవంత్ రెడ్డి పదేపదే కేసీఆర్ వల్లే ఇదంతా అని చెప్తే జనాలు నమ్మే పరిస్థితి లేదు. స్థూలంగా చెప్పాలంటే ఇది రేవంత్ రెడ్డి చేత కానితనానికి నిదర్శనం. "వాస్తవానికి మూడు లక్షల కోట్ల అప్పు ఉందని అప్పుడు చెప్పారు. ఇప్పుడేమో అది 8.5 లక్షల కోర్టుగా కనిపిస్తోందని" రేవంత్ రెడ్డి నిర్వేదం వ్యక్తం చేస్తున్నాడు. ఇది ఒక రకంగా డిబేటబుల్ ప్రశ్న అయినప్పటికీ.. ఎన్నికల సమయంలో అన్ని హామీలు ఇచ్చినప్పుడు రేవంత్ రెడ్డికి తెలంగాణ ఆర్థిక పరిస్థితి గురించి అవగాహన లేదా.. అంటే జనం ఓట్లు వేసిన తర్వాత.. తీరికగా ఇలాంటి సమాధానం చెబుదామని అనుకున్నారా.. జనాన్ని మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన తర్వాత.. ఇలా మాట్లాడటం దీనికి సంకేతం.. అసలు ఈ జాబితాలో భారత రాష్ట్ర సమితి.. కాంగ్రెస్ పార్టీ రెండూ ఒకే తానులో ముక్కలు కదా. 2023 ఎన్నికల్లో కేసీఆర్ కూడా ఇలాంటి పథకాలే బొచ్చెడు అమలు చేస్తామని మేనిఫెస్టోలో పెట్టాడు. పోనీ అధికారంలోకి వస్తే కేసీఆర్ వీటన్నిటిని అమలు చేసేవాడా? తెలంగాణ ఆర్థిక పరిస్థితి బాగోలేదని.. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే సత్తా లేదని రేవంత్ రెడ్డి అంటున్నాడు. ఇదే మాట మీద రేవంత్ రెడ్డి నిలబడి ఉంటాడా.. దాదాపు అసాధ్యం. ఎందుకంటే కాంగ్రెస్ పార్టీకి కొంతలో కొంత ఆర్థిక సర్దుబాటు ఇచ్చే రాష్ట్రం తెలంగాణ మాత్రమే. కర్ణాటక నుంచి పెద్దగా ఫాయిదా లేదు. హిమాచల్ ప్రదేశ్ నుంచి అంతగా హార్దిక భరోసా ఉండదు. సో ఏతా వాతా చూస్తే రేవంత్ రెడ్డి కంటే ముందు మీనాక్షి నటరాజన్ తెర ముందుకు వస్తుంది.. అధికారులతో భేటీలు పెడుతుంది. అధికారం ముఖ్యం.. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని రేవంత్ రెడ్డి ముందు ఒక ఫైల్ పెడుతుంది. చివరికి ప్రభుత్వమే రాజీ పడాలి. సరెండర్ అవ్వాలి. ఎందుకంటే ఉద్యోగులతో ఏ ప్రభుత్వం కూడా యుద్ధాన్ని కోరుకోదు. ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం భవిష్యత్తులో చేసేది కూడా అదే.తమిళనాడు ముఖ్యమంత్రిగా జయ లలిత ఉన్నప్పుడు.. ప్రభుత్వ ఉద్యోగులకు చుక్కలు చూపించింది. ఉద్యోగులను తన కాళ్ళ మీద పడేవిధంగా చేసుకుంది. అయితే ఈ ఉదంతం రేవంత్ రెడ్డికి తెలియదా? రేవంత్ రెడ్డికి ఎవరూ చెప్పడం లేదా.. ఒకవేళ చెప్పిన రేవంత్ రెడ్డి వినిపించుకునే పరిస్థితి లేదా.. ప్రభుత్వ ఉద్యోగులు అంటే ఈ రాష్ట్రమనే కాదు దేశంలోని అని రాష్ట్రాలకూ ఒకరకంగా వాళ్ళు అల్లుళ్లు. ప్రజలు ఇబ్బంది పడుతున్నప్పటికీ.. లోకం సర్వనాశనమైనా సరే.. రైతులు ఆత్మహత్య చేసుకున్నా.. మిడిల్ క్లాస్ ప్రజలు కన్నీళ్లు పెడుతున్నా.. నిరుద్యోగులు అవస్థలు పడుతున్నా.. జానే దాన్. ఎవడు ఎక్కడికి పోయినా పర్వాలేదు.. మేం చల్లగా ఉంటే చాలు అనుకునే ధోరణి ఉద్యోగులది.. ఇంత స్థాయిలో జీతాలు తీసుకుంటున్నప్పటికీ ఉద్యోగులలో జవాబు దారితనం ఉందా అంటే? వీసమెత్తు కూడా ఉండదు. పైగా ఉద్యోగుల జీతాల కోసమే రాష్ట్రాల ఆదాయంలో పావు వంతు వెళ్తోంది.. అనేక కేసుల్లో పట్టుబడుతున్నప్పటికీ ఉద్యోగ సంఘాల నాయకులు తాము పనితీరు మార్చుకుంటామని.. అవినీతికి పాల్పడమని ఇంతవరకు చెప్పిన దాఖలాలు లేవు. పోనీ ఇప్పుడు నీతి వాక్యాలు వల్లించిన రేవంత్ రెడ్డి ఉద్యోగుల మీద ఎప్పుడైనా దృష్టి సారించాడా? లేదా అవినీతి కేసుల్లో సీరియస్ గా ఎఫర్ట్ పెట్టాడా? ఇంతవరకు ఒక్కరికైనా శిక్ష పడిందా? కనీసం ఒక అవినీతి అధికారైన జైల్లో శిక్ష అనుభవిస్తున్నాడా.. వందల కోట్లు మింగినా.. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టినా.. ఇప్పటికీ అదే డిపార్ట్మెంటల్ ఎంక్వయిరీ పేరుతో కేసుల్ని పక్కదారి మళ్ళి ప్రయత్నమే జరుగుతుంది. చివరికి అవినీతి కేసుల్లో ఇరుక్కుపోయిన ఉద్యోగులను అదే పోస్టులలో నియమించి తరిస్తోంది ఈ ప్రభుత్వం. ప్రక్షాళన పక్కనపెట్టి.. చేయాల్సిన పనులను పక్కనపెట్టి.. నన్ను కోసుకున్నా రూపాయి కూడా లేదని రేవంత్ రెడ్డి చెప్పడం నిజంగా పాలన లేమితనం..

## మందుపాతర పేలి ముగ్గురు పోలీసులు మృతి

**ములుగు :** తెలంగాణలోని ములుగు జిల్లా వాజేడులో మందుపాతర పేలుడు సంభవించింది. మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో ముగ్గురు పోలీసులు మృతిచెందగా పలువురికి గాయాలు అయినట్లు సమాచారం. అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కోసం పోలీసులు కూంబింగ్ చేస్తుండగా మందుపాతర పేలినట్లు తెలిసింది. అయితే ఈ విషయాన్ని పోలీసు ఉన్నతాధికారులు ధ్రువీకరించలేదు. ఆపరేషన్ కర్రెగుట్ట పేరుతో తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని అటవీ ప్రాంతాన్ని పోలీసులు, కేంద్ర బలగాలు జల్లెడపడుతూ తమ ఆధీనంలోకి తెచ్చుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్టల్లో బుధవారం జరిగిన ఎదురుకాల్పుల్లో 22 మంది మావోయిస్టులు మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో గురువారం రోజువారీ కూంబింగ్ కోసం వెళ్లిన సమయంలో మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలడంతో ముగ్గురు పోలీసులు మృతి చెందినట్లు సమాచారం.

## ఆపరేషన్ సిందూర్‌ను విజయవంతం చేసిన భారత సైన్యానికి సెల్యూట్ : ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి



**పరిగి :** దేశ రక్షణ విషయంలో కేంద్ర ప్రభుత్వం తీసుకునే ఏ నిర్ణయానికైనా మద్దతు పలుకుతామని పరిగి ఎమ్మెల్యే టి.రాంమోహన్‌రెడ్డి అన్నారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదులను అంతమొందించిన భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం పరిగిలోని కొడంగల్ క్రాస్‌రోడ్డులో నిర్వహించిన ప్రదర్శనలో ఎమ్మెల్యే మాట్లాడారు. భారత సైన్యం పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసి విజయవంతంగా ఆపరేషన్ పూర్తి చేసినందుకు సైన్యానికి సెల్యూట్ చెప్పారు. భారత దేశ పౌరులను, ఎల్లవేళలా దేశాన్ని కాపాడుతున్న సైన్యం సేవలను ఎప్పటికీ మర్చిపోలేమని అన్నారు. దేశ భద్రత విషయంలో పార్టీలకతీతంగా మద్దతు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాంరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్రగడ్డపల్లి కృష్ణ, నాయకులు లాల్‌క్రిష్ణప్రసాద్, పాలాది శ్రీనివాస్, చిన్న నర్సింలు, విజయకుమార్‌రెడ్డి, హన్మంతు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పాకిస్తాన్‌కి ఇండియన్ ఆర్మీ సరైన గుణపాఠం చెప్పింది

-మొదటిపేజీ తరువాయి

ఉగ్రవాద స్థావరాలపై చేసిన దాడులు విజయవంతంగా పూర్తి చేసిందని అన్నారు. భారత సైన్యం సమర్థవంతంగా శత్రువుల మీద దాడి చేసి భారత సైన్య లక్ష్యాలను పూర్తి చేసి పాకిస్తాన్‌కి సరైన గుణపాఠం చెప్పిందని అన్నారు. మాజీ సైనికుడిగా భారత్ సైన్యానికి మంత్రి ఉత్తమ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భారతసైన్యంపై ప్రశంసలు కురిపించారు. ఇవాళ(గురువారం)కోదాడ పట్టణంలో వెంకటేశ్వర మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌ను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు. పట్టణంలో మెరుగైన వైద్యం సేవలు అందించాలని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. కాగా.. ఆపరేషన్ సిందూర్ విజయవంతం అవడంతో ఈరోజు(మే8) సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించాలని భారత సైన్యానికి సంఘీభావంగా సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ర్యాలీ చేపట్టనున్నారు. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఇతర నేతలు పాల్గొననున్నారు. అయితే, ఆర్మీ సంఘీభావ ర్యాలీ భద్రతపై పోలీసులు సమీక్ష సమావేశం నిర్వహించారు. భద్రతను అడిషనల్ సీపీ విక్రమ్ సింగ్ మాన్ పర్యవేక్షిస్తున్నారు. సెక్రటేరియట్ నుంచి ఇందిరా గాంధీ విగ్రహం వరకు సంఘీభావ ర్యాలీ చేయనున్నారు. ఈ ర్యాలీలో సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు, అధికారులు, పోలీసులు పాల్గొననున్నారు. సంఘీభావ ర్యాలీలో యువత పెద్ద ఎత్తున హాజరుకావాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు.

## వేసవి ఎండల్లో అకాల వానలు.. ఎందుకీ వైపరీత్యం..

**హైదరాబాద్ :** వేసవి కాలంలో, ముఖ్యంగా మే నెలలో, తెలుగు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు 42?45 డిగ్రీల సెల్సియస్‌కు చేరుతాయి. అయితే, ఈ సంవత్సరం వాతావరణంలో ఆకస్మిక మార్పులు కనిపిస్తున్నాయి. విశాఖ తుపాను హెచ్చరికల కేంద్రం ప్రకారం, ఈ అసాధారణ వర్షాలకు ఆరు ప్రధాన కారణాలు ఉన్నాయి.

**ఉపరితల ద్రోణులు, ఆవర్తనాలు:**

ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్, బంగాళాఖాతం ప్రాంతాల్లో ఏర్పడే ఉపరితల ద్రోణులు తెలుగు రాష్ట్రాల్లో ఈదురు గాలులు, వర్షాలకు కారణమవుతున్నాయి.

అల్పపీడన ప్రభావం: బంగాళాఖాతంలో ఏర్పడే అల్పపీడనాలు ఆకస్మిక వర్షాలు, పిడుగులను తెస్తున్నాయి.

అధిక ఉష్ణోగ్రతలు: అధిక ఉష్ణోగ్రతలు సాయంత్రం వేళల్లో వాతావరణ అస్థిరతను సృష్టించి, వర్షాలకు దారితీస్తున్నాయి.

స్థానిక వాతావరణ అస్థిరత: సముద్రం నుంచి వచ్చే తేమ వాయువులు, ఉష్ణోగ్రతల వ్యత్యాసాలు స్థానికంగా వర్షాలను ప్రేరేపిస్తున్నాయి.

సముద్ర ఉష్ణోగ్రతల పెరుగుదల: బంగాళాఖాతం, అరేబియా సముద్రంలో ఉష్ణోగ్రతలు పెరగడం తేమ స్థాయిలను పెంచి, వర్షాలకు కారణమవుతోంది.

అర్బన్ హీట్ ఐలాండ్ ఎఫెక్ట్: హైదరాబాద్, విశాఖపట్టణం వంటి నగరాల్లో పట్టణీకరణ వల్ల ఉష్ణోగ్రతలు పెరిగి, సాయంత్రం వర్షాలు కురుస్తున్నాయి.

అకాల వర్షాల ప్రభావం..

ఈ ఆకస్మిక వర్షాలు తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర ప్రభావం చూపాయి. ఆంధ్రప్రదేశ్‌లో పిడుగులు, ఈదురు గాలుల కారణంగా 8 మంది మరణించారు, వీరిలో తిరుపతి, ప్రకాశం, బాపట్ల, కృష్ణా, ఏలూరు జిల్లాల్లో బాధితులు ఉన్నారు. తెలంగాణలో భూపాలపల్లి, మహబూబాబాద్, వరంగల్ జిల్లాల్లో పంటలు దెబ్బతిన్నాయి.

పంట నష్టం: మామిడి, అరటి, బొప్పాయి, వరి, మొక్కజొన్న పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. నూజివీడులో 100 ఎకరాలకు పైగా మామిడి పంట నష్టపోగా, చిత్తూరు జిల్లాలో వర్షాలు, గాలులు మామిడి రైతులకు నష్టం కలిగించాయి. తెలంగాణలో 25,000 ఎకరాల్లో పంట నష్టం సంభవించినట్లు అధికారులు అంచనా వేశారు.

ధాన్యం నష్టం: కొనుగోలు కేంద్రాల్లో ఉన్న 5,000 టన్నుల ధాన్యం తడిసి నాశనమైంది.

మౌలిక సదుపాయాల నష్టం: తెలంగాణలో చర్లపల్లి రైల్వే స్టేషన్, సిద్ధిపేటలోని టోల్ గేట్ పైకప్పులు గాలులకు దెబ్బతిన్నాయి.

**ప్రాంతాల వారీగా వర్షాల తీవ్రత**

ఆంధ్రప్రదేశ్: శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు నమోదయ్యాయి. కాకినాడలో మే 4న 100.5 మి.మీ. వర్షపాతం రికార్డయింది. ప్రకాశం, కృష్ణా, నెల్లూరు, తిరుపతి జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు.

తెలంగాణ: ఖమ్మం, ములుగు, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. హైదరాబాద్‌లో సాయంత్రం వేళల్లో తేలికపాటి వర్షాలు, ఉదయం 42 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

నియోజకవర్గ ప్రజల ముఖాల్లో చిరునవ్వు చూడడమే

# నల్లారి కుటుంబ లక్ష్యం

## ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 08:**
అన్నమయ్య జిల్లా పీలేరు ఏపీఐఐసీ ఎంఎస్ ఎంఈ పారిశ్రామికవాడ పార్కును ప్రారంభోత్సవానికి విచ్చేసిన నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి కంభం నిరంజన్ రెడ్డి, శ్రీహరి రెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పులి సత్యనారాయణ రెడ్డి కలిసి పూర్ణకుంభంతో ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డికు గజ పూలమాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ అతిథిగా పాల్గొన్నారు. ఈ పారిశ్రామిక వాడలతో పారిశ్రామికవేత్తలకు అనుకూలమైన పరి స్థితులు కల్పించడమే లక్ష్యంగా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఒక కుటుంబం ఒక పారిశ్రామిక వాడ అన్న నినాదంతో కొత్త శకానికి ఆంధ్రప్రదేశ్ మార్గదర్శకం వహిస్తుందని రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా చేయాలన్న ఉద్దేశంతో 175 నియోజకవర్గాల్లో ఎమ్ఎస్ఎంఇ పారిశ్రామిక వాడలను ప్రారంబించి అన్ని ప్రాంతాల నియోజకవర్గ ప్రజలకు అభి వృద్ధి పథంలో నడిపించడమే ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. భూములు ఇచ్చిన రైతుల కుటుంబాల్లో చదువుకున్న వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఏసి సంబంధిత అధికారులు శ్రీసత్యమ్మ తల్లి ఆలయకమిటీ అధ్యక్షులు ధరణి హెూటల్ యజమానులు పులి సత్యనారాయణ రెడ్డి, చింతపర్తి సర్పంచ్ శేషాద్రి రెడ్డి, తాటిగుంటపాలెం సర్పంచ్ నగేష్, సురేష్ కుమార్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, సత్యం రెడ్డి, దొరబాబు రెడ్డిఎంపీడీవో మనోహర్ రాజు సీనియర్ అసిస్టెంట్, చక్రపాణి, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాలు, నల్లారి అభిమానులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా శ్రీ కాలబైరవ స్వామి

# మహా కుంభాభిషేకం పూజలు

**కల్లూరు, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే08:**



పులిచెర్ల మండలం జాంద్రపేట శ్రీమల్లేశ్వర స్వామి ఆలయసన్నిధానంలో నూతన శ్రీ కాల భైరవేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టపన పూజలు, కలశస్థాపన, కాలభైరవ హెూమాలు, పూర్ణాహుతి, మహా ప్రసాదం వియోగం నిర్వహించారు. ఆల యంలో ఉదయం గణపతి పూజ, గంగ పూజ, కలశ స్థాపన, అంకురార్పణ, కాలభైరవేశ్వర స్వామి హెూమం. మృత్యుం జయహెూమం నిర్వహించారు. స్వామి వారిని ప్రత్యేక అలంకరణతో అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు. నూతన విగ్రహ ప్రతిష్టించిన కాలభైరవ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మహాకుంభా భిషేకం నిర్వహించారు. ఆలయప్రధాన అర్చకులు రాజశేఖర దీక్షితులు, చక్రధర శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు బి.వి రెడ్డి అండ్‌సన్స్ ఆధ్వర్యంలో శ్రీ కాలభైరవ స్వామి విగ్రహ ప్రతిష్టాపన శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. ఉభయ దారులుగా కురవపల్లి వాస్తవ్యులు బడికల తిమ్మయ్య, లక్ష్మమ్మ కుటుంబ సభ్యులు బడికల మధుసూదన్ బడికల యాదగిరి కుటుంబ సభ్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

బోయకొండ గంగమ్మకు

# హుండీ ద్వారా రూ 63.89 లక్షలు



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, 08:**
బోయకొండ గంగమ్మకు హుండీ లెక్కింపు ద్వారా రూ 63,89,617 లక్షల రూపాయలు, ఆలయం సమకూరినట్లు ఈవో ఉపకమిషనర్ ఏకాంబరం తెలియజేశారు. ఆలయంలో గురువారం 42 రోజులకుగాను లెక్కింపు నిర్వహించగా, నగదుతో పాటు 39.250 గ్రాముల బంగారం 470 గ్రాముల వెండి వివిధ దేశాలకు చెందిన కరెన్సీ నోట్లు అమ్మవారికి కానుకలుగా సమర్పించారన్నారు అదేవిధంగా రణభేరి గంగమ్మ దేవస్థానం నుండి ఆదాయం రూ 40,463లు ఆదాయంగా సమకూరిందన్నారు. ఈ కార్యక్రమంలో మదనపల్లిదేవా దాయ శాఖ ఇన్స్పెక్టర్ శశికు మార్ చౌడే పల్లి పోలీసు సప్తగిరిగ్రామీణ బ్యాంకు దేవస్థానం అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

# కమనీయం శివపార్వతుల కళ్యాణం

**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 08:**



స్థానిక మృత్యుంజయశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం శివపార్వతుల కళ్యాణోత్సవాన్ని కన్నుల పండుగల నిర్వహించారు వేదపండితుల ఆధ్వర్యంలో పరమ శివుడు పార్వతి దేవిల కళ్యాణం జరిగింది. అనంతరం ఏనుగు వాహనంపై శివ పార్వతులు ఊరేగారు కళ్యాణోత్సవానికి సిహెచ్ బసప్ప కుమారులు శ్రీధర్ ఏనుగు వాహనానికి మజర రెడ్లు ఉభయదారులుగా వ్యవహరించారు.

# అప్పుల బాధతో యువకుడి ఆత్మహత్య



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 08:**
అప్పుల బాధతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన చౌడేపల్లి మండలంలో చోటుచేసుకుంది, నాగేశ్వరావు కథనం మేరకు చౌడేపల్లి మండలం ఏ కొత్తకోట పంచాయతీ అగ్రహారంకు చెందిన, లోకేష్ 26 అప్పులు చేసి మనోవేలతో క్షణికావేశంలో గ్రామానికి సమీపంలోని తన టమోటా తోట వద్ద గల చింత చెట్టుకు ఉరేసుకుని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం. అందించడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి శవ పంచనామా నిమిత్తం తరలించి మృతుడి తల్లి హేమావతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

# గంగమ్మ జాతరలో తెలుగుదేశం నాయకులు



**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 08:**
వెదురుకుప్పం మండలం టి.కె.ఎంపురం గ్రామంలో గంగమ్మ జాతర మహెూత్స కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గురుసాల కిషన్ చంద్ నియోజకవర్గం వాణిజ్య విభాగ అధ్యక్షులు బట్టే చాణిక్య ప్రతాప్, గ్రామ కమిటీ అధ్యక్షులు అయ్యప్ప, బూత్ కన్వీనర్ మోహన్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు మోహన్ యాదవ్, గ్రామ కమిటీ కార్యదర్శి భాస్కర్ మరియు యువ నాయకులు బాబి, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర

# గీతా మందిర 12వ వార్షికోత్సవం





**శాంతిపురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే08:**
కుప్పం నియోజకవర్గం శాంతీపురం మండలంలోని రాళ్ళబూదుగూరు పంచాయతీ సాతుగ్రామంలో వెలసి ఉన్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర గీతా మందిర దేవాలయంలో 12వ వార్షికోత్సవం సందర్భంగా గురువారం స్వామివారికి వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 7 గంటలకు స్వామివారికి సుప్రభాత సేవ, అభిషేకం తో ప్రారంభమై, రాత్రి 7 గంటలకు స్వామి వారి కళ్యానోత్సవం, ఊంజల్ సేవ, 9 గంటలకు గరుడసేవ ఉత్సవం సాతు, రెడ్డి వారి పల్లి, గ్రామంలో స్వామివారి ఉత్సవ విగ్రహ ఊరేగింపు అతివైభవముగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ ధర్మకర్త మరియు చైర్మన్ సీ.ఎన్. చెంగారెడ్డి, అమర్ నారాయణరెడ్డి, కదిరప్ప, ఎన్ మురళి ,ఎన్. వెంకటమన్ రెడ్డి ,ఎం శ్రీనివాసులు రెడ్డి, డి సోమశేఖర్ రెడ్డి, ఎంవి మోహన్, ఎం జయప్ప, సి రామకృష్ణ రెడ్డి ,అర్చకులు మరియు ఆగమీకులు రాజ గురు శాస్త్రి, మరియు సాతు గ్రామస్తులు చుట్టు ప్రక్కల గ్రామ భక్తాదులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి కృపాకటాక్షాలకు పాత్రులైనారు.

# మాజీ ఎమ్మెల్యే చింతలను కలిసిన హరి ప్రసాద్ రెడ్డి



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 08:**
అన్నమయ్యజిల్లా పీలేరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియామకమైన, సందర్భముగా హరి ప్రసాద్‌రెడ్డి మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చింతల మాట్లాడుతూ వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించుకుంటూ ప్రజల మధ్యలోనే ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సుంకర చక్రధర్ సర్పంచ్ లోకనాథ్ రెడ్డి భువనేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

# ఉదార జాతీయవాది

స్వాతంత్ర్య సమరంలో తెరముందు కనిపించి, పోరాట యోధులుగా, త్యాగధనులుగా, ప్రజానాయకులుగా చరిత్రపుటలకు ఎక్కినవారు కొందరైతే, సమర నేపథ్యంలో తెర వెనుక నిశ్శబ్దంగా కార్యకలాపాలు సాగించిన వారెందరో. లక్ష్యం ఒకటే స్వాతంత్ర్య సాధన. మార్గాలు, కార్యాచరణ మార్గాలు వేరు. స్వాతంత్ర్య సమరంలో నిరంతరం కదలాడుతూ, గాంధీజీ, నేతాజీ, తిలక్, లాలాలజపతి రాయ్, టంగుటూరి ప్రకాశం లాంటి యోధులు ముందు వరుసలో ఉంటే, నిశ్శబ్దంగా, నిర్మాణాత్మకంగా, ఆచరణాత్మకంగా ఉద్యమాలకు ఊపిరిపోసి, లక్ష్య సాధనలో తమ జీవితాల్ని జాతికి ధారపోసి, తెర వెనుక నిలిచిన వారెందరో... అలాంటి తెర వెనుక కార్యసాధకులలో అగ్రగణ్యులు గోపాలకృష్ణ గోఖలే. ఆయన ఆంగ్లంలో నిష్ణాతుడవడమే మాకుండా పాశ్చాత్య రాజకీయాలను అవగాహన చేసుకున్నారు. పాశ్చాత్య తత్వ శాస్త్రాన్నీ ఆకళింపు చేసుకున్నారు. భారతీయ, పాశ్చాత్య సంస్కృతుల మధ్య సమన్వయకర్తగా నిలిచిన గోపాలకృష్ణ గోఖలేను అటు శ్వేత జాతి పాలకులు, ఇటు దేశీయ అధిక సంఖ్యాక నేతలు విశ్వసించారు. అలాంటి భిన్న వ్యక్తిత్వ కారణంగానే గాంధీ, ముహమ్మద్ అలీజిన్నా లాంటి వారిని ఆకట్టుకొని, వారిని తమ రాజకీయ 'గురువు'గా భావించేలా చేసింది. గోపాలకృష్ణ గోఖలే (మే 9, 1866 – ఫిబ్రవరి 19, 1915) మహారాష్ట్ర లోని రత్నగిరి జిల్లాలోని కోట్లుక్‌లో 1886 మే 9న ఒక సాంప్రదాయిక బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. విశ్వవిద్యాలయ స్థాయి విద్యను అభ్యసించిన తొలితరం భారతీయులలో ఆయన ఒకరు. జస్టిస్ రణడే శిష్యరికంలో భారతీయ అర్థశాస్త్రాన్ని అభ్యసించి, పూనాలోని ఫెర్గూసన్ కళాశాలలో చరిత్ర, రాజకీయార్థ శాస్త్ర ఆచార్యునిగా చేరారు. తరువాత ఆ కళాశాల ప్రిన్సిపాల్ అయ్యారు. ఆ సమయంలోనే ఆయన పదవికి రాజీనామా చేసి భారత జాతీయ కాంగ్రెస్‌లో చేరారు. 1900 సంవత్సరంలో బొంబాయి లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యునిగా ఎన్నికైన గోఖలేకి అక్కడ ఫిరోజ్‌షా మెహతా సహచర్యం లభించింది. 1902 లో వైస్రాయ్ కౌన్సిల్ సభ్యులయ్యారు. ఆ సమయంలో అస్తవ్యస్తమై ఉన్న భారత ఆర్థిక వ్యవస్థ గురించి గోఖలే ఉపన్యసించిన తీరు పలువురిని ఆకట్టుకుంది. ఆయనలోని ఆర్థిక వేత్తను ప్రపంచానికి పరిచయం చేసింది. 1905 లో బెనారస్‌లో జరిగిన కాంగ్రెస్ సమావేశాల్లో అధ్యక్షుడిగా ఎన్నికైనపుడు గోఖలే చేసిన ప్రసంగం నేటికీ అత్యుత్తమ ప్రసంగాలలో ఒకటిగా కీర్తించ బడుతోంది. 1902 నుంచి 1915లో మరణించే వరకు భారత శాసన మండలి సభ్యుడిగా ఉన్నారు. గొప్ప విద్యావేత్తగాను, పార్లమెంటేరియన్ గాను ఘనమైన చరిత్ర ఉంది. 1905లో సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీని ఏర్పాటుచేశాడు. బ్రిటీష్ వారి విధానాలను తీవ్రంగా వ్యతిరేకించకున్ననూ భారతీయులలో జాతీయతా భావాన్ని పెంపొందించ డానికి విశేష కృషిచేశారు. విదేశాలలో వున్న భారతీయుల హక్కుల సాధన పట్ల శ్రద్ధ క్రమంలో, దక్షిణాఫ్రికాలో భారతీయుల హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమించిన గాంధీ పరిచయం అయ్యారు. అలా వారి పరిచయం గురుశిష్యుల బంధంగా అభివృద్ధి చెందింది. భారతదేశంలో రాజ్యాంగ సంస్కరణల ప్రక్రియకు ఊతం అందించిన మాంటెగ్ చెమ్స్‌ఫర్డ్ చట్ట రూపకల్పనలో, బెంగాల్ విభజన జరిగిన సందర్భంలో, భారత జాతీయ కాంగ్రెస్ చరిత్రలో, బ్రిటిష్ ఇండియా చరిత్రలో గోఖలే పాత్ర ఎన్నదగినది. (1905) కాశీలో జరిగిన కాంగ్రెస్ వార్షిక సభలలో విదేశీ వస్తు బహిష్కరణ వంటి కీలక నిర్ణయం తీసుకున్న సభలకు అధ్యక్షునిగా గోఖలే ఉండడం గమనార్హం. బ్రిటిష్ పాలనకు విధేయత చూపిస్తూ దేశ వ్యవహారాలను నడిపించడంలో ఆయన మితవాదిగా ముద్ర వేసుకున్న నేపథ్యం. సైద్ధాంతిక భేదాలు ఉన్నా, గోఖలే తన ప్రత్యర్థులతో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగించారు. బొంబాయిలో, గోఖలే... బ్రిటిష్ ప్రభుత్వ కఠినమైన భూ ఆదాయ విధానాలను వ్యతిరేకించారు. ఉచిత మరియు నిర్బంధ ప్రాథమిక విద్యను సమర్థించారు. అంటరాని తనానికి వ్యతిరేకంగా పోరాడటానికి వెనకాడలేదు. గోఖలే సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ ని స్థాపించారు. గోఖలే ఇన్స్టిట్యూట్ ఆఫ్ పొలిటిక్స్ అండ్ ఎకనామిక్స్ (గోఖలే ఇన్స్టిట్యూట్ అనే పేరుతో ప్రసిద్ధి). భారత్ లో ప్రాచీన ఆర్థికశాస్త్ర విద్యాలయం. ఇది మహారాష్ట్ర పుణె లోని జింఖానా ప్రాంతంలో సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ వారి ఆర్థిక సహాయముతో స్థాపించబడిన విద్యాలయం. నేటికినీ సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ వారే ఈ విద్యాలయానికి ట్రస్టీలు. గోఖలే పిలుపు మేరకే గాంధీజీ 1915లో దక్షిణాఫ్రికాను వీడి శాశ్వతంగా భారత దేశానికి వచ్చారు. పలువురిని ప్రభావితం చేసిన గోపాల కృష్ణ గోఖలే గాంధీజీ వచ్చిన దాదాపు నెల రోజులకే ఫిబ్రవరి 19, 1915న గోఖలే తుదిశ్వాస విడిచారు.